# ధరణి అక్రమాల పై కఠిన చర్యలు

2




- రోవర్స్ టెక్నాలజీతో భూముల సర్వే
- నాంపల్లి అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా
- ఖమ్మంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు పత్రాల పంపిణీ సభలో మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో ధరణిలో జరిగిన అవకతవకలను వెలికి తీయడానికి మిగతా 31జిల్లాల్లోనూ ఫోరెన్సిక్ ఆడిట్ చేపడతామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఇప్పటికే సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో ఆడిట్ పూర్తి చేసిన కేరళ సంస్థ నివేదిక సమర్పించిందని, త్వరలోనే మిగతా జిల్లాల్లోనూ ఆడిట్ చేపడతా మన్నారు. తద్వారా పేదల భూమి పేదలకు దక్కేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఖమ్మం కలెక్టరేట్‌లో ఆదివారం లైసెన్స్‌డ్ సర్వేయర్లుగాగుర్తింపు పత్రాల పంపిణీ తర్వాత జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడి తమ ప్రభుత్వం.. ధరణిని బంగాళా ఖాతంలో పడేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానించి.. రైతన్నకు అండగా భూ భారతి చట్టాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
సోమవారం 26-1-2026 | పేజీలు : 10


# రానున్న రోజుల్లో బిఆర్ఎస్ దే అధికారం

- కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష
- మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్
- కేసముద్రంలో కాంగ్రెస్ కి భారీ షాక్...!
- బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు..
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

2



**కేసముద్రం,జనవరి 25(ప్రజాజ్యోతి):**

రానున్న రోజుల్లో బిఆర్ఎస్ దే అధికారమని ,కేసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్అన్నారు . కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం ఉద్యమకారుడు తరాల సంపత్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో అమీనాపురం కాంగ్రెస్ పార్టీ నుండిపలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అమీనాపురం మాజీ సర్పంచ్ కుక్కముడి సాయిలు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కొనకటి మహేందర్ రెడ్డి, అమీనాపురం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కముడి యాకయ్య, సమానపల్లి ప్రవీణ్,పట్ల సుధాకర్, కొల్లాపూడి వెంకన్న, తుమనపల్లి వేణు, ప్రవీణ్, లింగాల కుమార్, కుక్కముడి సురేష్,పట్ల మహేష్, కుక్కముడి బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్ల కనకమ్మ, జన్ను సంతోష,కుక్కముడి సరిత,పందుల కరుణ, శ్రీదేవి, గన్నరపు సుజాత, సౌందర్య తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు.

# రాజ్యాంగమే మనకు మార్గదర్శి... రిపబ్లిక్ డే ముంగిట రాష్ట్రపతి ప్రసంగం

- గణతంత్ర దినోత్సవ పూర్వ సంధ్యలో జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- న్యాయం, సోదరభావమే గణతంత్రానికి పునాదులని స్పష్టం చేసిన ద్రౌపది ముర్ము
- దేశాభివృద్ధిలో మహిళలు, రైతులు, శాస్త్రవేత్తల పాత్రను కొనియాడిన రాష్ట్రపతి
- అంబేద్కర్ సందేశాన్ని, సాయుధ దళాల శౌర్యాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు
- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలే ప్రభుత్వానికి మార్గదర్శకమని ఉద్ఘాటన

**జనవరి 25(ప్రజాజ్యోతి):**

గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశం సిద్ధమవుతున్న వేళ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. న్యాయం, సోదరభావం అనే రెండు కీలకమైన అంశాలను మన రాజ్యాంగం నిర్వచించిందని, అవే గణతంత్రానికి పునాదులని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దార్శనికత, రాజ్యాంగంలో పొందు పరిచిన విలువలను ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలు కీలక మైలురాళ్లను సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి ప్రశంసించారు. దేశ భద్రతకు కాపలా కాస్తున్న సాయుధ బలగాల శౌర్య పరాక్రమాలను కొనియాడుతూ, 'ఆపరేషన్ సిందూర్'ను ఆమె గుర్తుచేశారు. దేశ పురోభివృద్ధికి దోహదపడుతున్న రైతులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, సైనిక, పోలీసు సిబ్బంది, వ్యాపారవేత్తలు, యువత సేవలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఎన్నికలలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలతో పాటు సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లకు నివాళులర్పించిన కార్యక్రమాలను కూడా ఆమె ప్రస్తావించారు.



2

## రాజ్యాంగమే మనకు మార్గదర్శి... రిపబ్లిక్ డే ముంగిట రాష్ట్రపతి ప్రసంగం

భారత ప్రజాస్వామ్య క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈ వార్షిక ప్రసంగం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరులకు చేరింది. ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్‌తో పాటు అన్ని దూరదర్శన్ ఛానెళ్లలో ప్రసారం చేశారు. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో రాష్ట్రపతి ప్రసంగించారు. అనంతరం, దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లు వివిధ ప్రాంతీయ భాషలలో ఈ సందేశాన్ని ప్రసారం చేశాయి. దీనివల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు తమ మాతృభాషలో రాష్ట్రపతి సందేశాన్ని వినే అవకాశం కలిగింది. గణతంత్ర భారతదేశం ఆవిర్భవించిన తొలి నాళ్ల నుంచి రాష్ట్రపతి ప్రసంగం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇది దేశ ప్రగతి, విజయాలు, సవాళ్లను సమీక్షించుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజునే మన దేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్రంగా అవతరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగం, జనవరి 26 వేడుకలకు స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందిస్తూ, ఐక్యత ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేసింది.

## నిలకడలేని ప్రజా ప్రతినిధి

- శుక్రవారం బిజెపి,శనివారం కాంగ్రెస్ పార్టీ....!
- ఆదివారం మళ్లీ బిజెపి పార్టీలోకి....!

**బయ్యారం,జనవరి 25. ప్రజా జ్యోతి**



బయ్యారం మండలంలో నామలపాడు పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఐదో వార్డు సభ్యులు చీమల కృష్ణ శుక్రవారం బిజెపి పార్టీ మండల కార్యదర్శులు ఊకే రాంమూర్తి, తుమ్మల శ్రీనివాస్ సమక్షంలో బీజేపీ చేరారు. శనివారం రోజున జారే సాగర్, ఎల్లబోయిన జంపన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం మళ్లీ స్వంత పార్టీ బిజెపిలో చేరినట్లు బీజేపీ మండల కార్యదర్శులు, తుమ్మల శ్రీనివాస్, ఊకే రాంమూర్తి మీడియాకు తెలిపారు. మూడు రోజుల్లో రెండు పార్టీలలో చేరడంతో ఈ ప్రజా ప్రతినిధి కి నిలకడ లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు..రేపు మళ్ళీ ఏ పార్టీలో చేరుతాడో అని ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అడపు జై, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలకు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం..

**కేసముద్రం, జనవరి 25 (ప్రజాజ్యోతి):**



మండలంలోని కాట్రపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని బొద్దుల అఖిల మై ఇండియా మై ఓట్ అనే అంశంపై వ్యాకృత్వ పోటీల్లో జిల్లా స్థాయిలో గెలుపొందింది. ఈ మేరకు ఆదివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు లోకి వెళితే నిరుపేద కుటుంబానికి చెందిన అఖిల తల్లిదండ్రుల నుండి ఎలాంటి ప్రోత్సాహం లేకున్నా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయుల సహకారంతో నేర్చిన విద్య , విజ్ఞానాన్ని పొందుకొని తమ స్వశక్తుల కష్టపడి చదువుకుంటూ తోటి విద్యార్థులతో స్నేహ పూర్వకంగా ఉంటూ తన ప్రతిభను చాటడం చాలా అభినందనీయమన్నారు. విద్యార్థిని అఖిల మరెన్నో ఉన్నత చదువు చదువుతూ ఉత్తమ విద్యార్థినిగా పేరు తెచ్చుకోవాలని గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయ బృందం కోరారు.

# రానున్న రోజుల్లో బిఆర్ఎస్ దే అధికారం



ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శీను,మాజీ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ హరిష్ నాయక్,పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పురం రాజమణి రమేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి పాయిరాల శరత్ యాదవ్, సీనియర్ నాయకులు రావుల వెంకన్న, ఉదయ్, గడిపల్లి రవి,తరాల విజయ్,వెల్పుగొండ ఆనంద్, రావుల నరసయ్య ,షేకిడి పిచ్చయ్య,కాసు సాయి, కొండారి సాగర్, బ్రహ్మచారి, పులిపాక పవన్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీలు మోసం, అధికారం కోసం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని,పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని, తెలంగాణ ప్రగతి కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.కార్యకర్తల ఆవేదన ప్రజలకు సమాధానం చెప్పుకోలేక కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మరక్షణలో పడ్డారని ఎద్దేవా చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన మోసపూరిత హామీల వల్ల గ్రామంలో వార్డులో తిరగ లేకపోతున్నాం.ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారు. అభివృద్ధి అంటే కేసీఆర్ రే నని నమ్మి తిరిగి గులాబీ జెండా నీడకు వచ్చినట్లు బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్‌లో సముచిత స్థానం ఉంటుందని మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు.కార్యకర్తలు.పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి అక్రమాల పై కఠిన చర్యలు

ప్రతి పౌరుడికి ఆధార్ మాదిరిగానే ప్రతి రైతుకు భూధార్ అందిస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. భూముల సర్వే కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 5500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిష్పక్షపాతంగా పని చేసి రైతుల భూములకు భద్రత కల్పించాలన్నారు. భూ భారతితో ప్రతి రైతుకు భరోసా కల్పన కోసం రోవర్స్ టెక్నాలజీతో భూమి కొలతలతో సరిహద్దులను నిర్ణయిస్తామన్న పొంగులేటి.. ఇప్పటికే 600 రోవర్లను పంపిణీ చేశామని చెప్పారు. రాష్ట్రంలో తొలి దశలో నక్షాలు లేని ఐదు గ్రామాల్లో సర్వే పూర్తి చేశామని, ఇప్పుడు నక్షాలు లేని 413 గ్రామాల్లోనూ దశల వారీగా సర్వే చేసి.. పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు నక్షాలు అందిస్తామని వెల్లడించారు. ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్ల ద్వారా సర్వే చేసి భూ ఆధార్ ఇవ్వనున్నట్లు పొంగులేటి తెలిపారు. ధరణి అక్రమాలపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ధరణిలో కలెక్టర్లకు అధికారమిస్తే.. భూ భారతి ద్వారా తహసీల్దార్, ఆర్డీవోలకు అధికారాలు కల్పించామని పొంగులేటి వివరించారు. భూ భారతి రిజిస్ట్రేషన్ ఫీజులో రూ.1000-రూ.15 వేల కోట్ల అక్రమాలు జరిగాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇదంతా అవాస్తవమన్నారు. కేవలం రూ.3.90 కోట్ల మేరకు అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని, దీనికి బాధ్యులైన వారిపై కేసులు పెట్టి అరెస్ట్ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. నాంపల్లి అగ్ని ప్రమాదం దురదృష్టకరమన్న పొంగులేటి.. బాధితుల్లో ఒక్కో కుటుంబానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో ఇద్దరు పిల్లలతోపాటు ముగ్గురు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి తనకు ఫోన్ చేసి మాట్లాడారన్నారు.

# శేషుబాబు సేవలు మరువలేనివి..

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్.
- శేషు బాబు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లులు ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్.

**నెల్లికుదురు, జనవరి25,(ప్రజా జ్యోతి)**



రెవిన్యూ శాఖ లో సుదీర్ఘ కాలంగా పట్వారి గా పనిచేసిన పిప్పాలి శేషు బాబు సేవలు మర్వలేనివని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సేవలను కొనియాడారు. ఆదివారం నెల్లికుదురు మండల కేంద్రంలోని శ్రీరామ గిరి గ్రామానికి చెందినటువంటి పిప్పాలి శేషు బాబు దశ దిన కర్మ లకు హాజరై చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ,శేషు బాబు కుటుంబానికి అండ దండగా నిలుస్తామని అదేవిధంగా వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అధైర్యపడవద్దని వారికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామ అభివృద్ధికోసం సామాజిక సేవలు దేవాలయాల పునరుదరణ పనులు నేటికీ స్థిర స్థాయిగా నిలిచి పోవడం అభినంద నీయమన్నారు. నివాళులు అర్పించిన వారిలోడిసిసి అధ్యక్షులు ఉమా మురళి నాయక్, జిల్లా సీనియర్ నాయకులు నాయిని శ్రీపాల్ రెడ్డి మండ ల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ మాదారి ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దయతో ప్రచురణార్థం

**– ఘనంగా అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ వార్షికోత్సవం**

**జనవరి 25 ( ప్రజా జ్యోతి )**

గూడూరులోని డాక్టర్ అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అసోసియేషన్ ఏర్పాటు జరిగి 24వ తేదీ నాటికి మూడు సంవత్సరాలు ముగిసి నాలుగో సంవత్సరం లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భాన శనివారం సాయంత్రం అనగా 24-1-2026న ఈ వార్షికోత్సవ వేడుక జరుపుకోవడం జరిగింది . ఈ సందర్భంగా అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న గారి అధ్యక్షతన వాకింగ్ గ్రౌండ్ వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. అసోసియేషన్ కార్యవర్గంతో పాటు అసోసియేషన్ సభ్యులు పలువురు అసోసియేషన్ అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన భవిష్యత్ కార్యక్రమాల గురించి పలు సలహాలు సూచనలు చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఏర్పాటు చేయబడినటువంటి



వాకర్స్ అసోసియేషన్ సుమారు 60 మంది సభ్యులతో నిత్యం వాకింగ్ వ్యాయామాలు కొనసాగిస్తున్నది నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగిన రెండు మాసాల వ్యవధిలోనే అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గూడూరు శాఖ వాకర్స్ ఇంటర్నేషనల్ -303లో సభ్యత్వం పొందడం పట్ల సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్ స్థాపించిన నాటి నుండి గడిచిన మూడు సంవత్సరాలు పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరగగా భవిష్యత్తులో కూడా ప్రతి నెల ఏదో ఒక చిన్నపాటి సామాజిక కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించడమైనది. అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించడానికి తాను సొంతంగా బాధ్యత తీసుకొని రిజిస్ట్రేషన్ చేయిస్తానని అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న సభ్యుల హర్ష ద్వానాల మధ్య ప్రకటించారు. సమావేశానంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మచ్చిక మొగిలి గారు తేనేటి విందును ఏర్పాటు చేశారు. ఒకరికొకరు కేక్ తినిపించుకొని పరస్పరం శుభకాంక్షలు తెలుపుకొని కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముక్తవరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు, ఊకే లక్ష్మయ్య, సహ కార్యదర్శి నునావత్ వీరన్న, ప్రచార కార్యదర్శి వాంకుడోతు గోపీనాథ్, క్రీడా కార్యదర్శి పెనుక ప్రభాకర్, కోశాధికారి బత్తుల శ్రీనివాస్, సలహాదారులు కన్న వెంకటే శ్వర్లు, సంగెపు స్వామి, అయిలబోయిన వీరయ్య,బుర్రి కొమురయ్య, బట్టుసారయ్య, గజ్జి మల్లయ్య, బెజ్జం రమేష్, మడిపెద్దిభాస్కర్, అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# అఖిలభారత నిరసనదినం కరపత్రం విడుదల

**తొర్రూరు, జనవరి 25 ( ప్రజా జ్యోతి )**

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్నఅన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో జనవరి 28న జిల్లా కేంద్రాలలో జరుగు అఖిలభారత నిరసన దినం కరపత్రాన్ని ఆదివారం తొర్రూరులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన మోడీ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారని అన్నారు కష్టజీవులైన కార్మిక వర్గం అసంఘటిత స్కీం వర్కర్లు వ్యవసాయ కూలీలు భూమిలేని పేద రైతులపై దాడికి దిగిందని అన్నారు. అందులో భాగంగా నూతన లేబర్ కోడ్స్,నూతన విత్తన,విద్యుత్ బిల్లులు,జిరాంజి చట్టం,అరావలి పర్వతాలు ధ్వంసానికి అనుమతి, ఓటు హక్కు హరింపు, మతపరమైన దాడులు ఇలా నేడు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలలో ముఖ్యమైనవి అని అన్నారు. వీటికి వ్యతిరేకంగా




సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జనవరి 28న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల కేంద్రాలలో అఖిలభారత నిరసన దినంగా ఆందోళన నిర్వహించాలని పిలిపించిందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, రాంబాబు, రాములు, వెంకన్న మల్లయ్య ,యాకయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్టా రాష్ట్ర స్థాయి ఆంగ్ల పోటీల్లో హర్షవర్ధన్ కు ప్రధమ స్థానం

**– మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్**

**మరిపెడ, జనవరి 25 (ప్రజాజ్యోతి)**

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఎస్సీఆర్టి సంయుక్తంగా హైదరాబాదులోని అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన ఈ పోటీలలో మోడల్ స్కూల్ నుండి హర్షవర్ధన్ రావు, నాగేశ్వరి, దేవి విజ్ఞిత పాల్గొనగా తెలంగాణ రాష్ట్రస్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ జూనియర్ విభాగంలో,స్ట్రీమ్ టు పోటీలలో రాష్ట్ర ప్రధమ బహుమతిని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మోడల్ స్కూల్ ఏడవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి హర్షవర్ధన్ రావు సాధించాడని, ఇది మన మహబూబాబాద్ జిల్లాకు ఎంతో గర్వకారణమని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఎల్టా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ తెలిపారు.ఈ బహుమతిని ఎస్సిఈఆర్టి ఇంగ్లీష్ విభాగం ఫాకల్టీ హెడ్ మంగారెడ్డి చేతులమీదుగా రూ.10,000 నగదు, ప్రశంసాపత్రం, మెమెంటోలను అందజేశారు.టెడ్ ఎడ్ టాక్ జూనియర్ విభాగంలో కె.దేవి విజ్ఞిత తృతీయ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా మరిపెడ




మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అక్తర్ విద్యార్థులను, విద్యార్థి గైడ్ టీచర్ ఆంతోని డిసౌజా కృషిని అభినందించారు. ఆంగ్ల పోటీల వలన విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్టా సభ్యులు, రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలద్వారా మానసిక ఉల్లాసం



**తొర్రూరు, జనవరి 25 ( ప్రజా జ్యోతి )**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని యతీరాజరావు పార్క్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్, సెక్రటరీ ఎ నాగిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిగౌడ్ అన్నారు .శనివారం జనవరి 26 సందర్భంగా వాకర్ సభ్యులకు క్రీడా పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తూ వ్యక్తిగత వికాసానికి దోహదపడతాయని అన్నారు నిత్యం క్రీడలు ఆడటం మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం పెరుగుతుందని అన్నారు అనంతరం వాకర్ అసోసియేషన్ సభ్యులు మహిళలకు పురుషులకు కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, రన్నింగ్, స్పూన్ క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ క్రీడలకు ఏనగందుల శ్రీనివాస్ తమ సోదరుడైన సోమనారాయణ జ్ఞాపకార్థం షీల్డు బహుకరించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుకె యాకన్న, మహేష్, మంగమ్మ, షీల్డ్ దాత శ్రీనివాస్, సలహాదరులు ఎంఈఓ బుచ్చయ్య, సోమేశ్వర రావు,బోడ బాలాజీ, రాయిశెట్టి వెంకన్న,కృపాకర్ రాజు, గజ్జెల వినోద్ రెడ్డి, మధు,బోలగాని మహేష్ ,రామన్న, భాస్కర్ రెడ్డి ,లక్ష్మి ,చైతన్య, షబానా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పై ప్రయాణం నరకం..

**– వాహనదారులకు తప్పని ఇక్కట్లు..**


**– రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్..**



**కేసముద్రం, జనవరి 25 (ప్రజాజ్యోతి):**

రోడ్డు పై ప్రయాణం చేయడం నరకంగా మారింది.రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని నారాయణపురం గ్రామం రైతులు ఆదివారం తిప్పర్లను ఆపి రాస్తారోకో నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కల్వల నుండి చిన్నముప్పారం వెళ్లే రహదారిపై ప్రతిరోజు అధిక సంఖ్యలో టిప్పర్లు నడవడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయని, ఈ నేపథ్యంలో గ్రీన్ ఫీల్డ్ హైవేకు సంబంధించిన అధికారులు కంకర పోసి డస్ట్ పోసి వదిలేశారు. మరికొన్ని గుంతలను విస్మరించారని, రోజుడస్ట్ పై వాటర్ కొట్టకపోవడంతో వాహనదారులకు కేంద్రమైన ఇక్కట్లు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నారాయణపురం గ్రామ సర్పంచ్ ధరావత్ యమున- సుమన్ నాయక్ మాట్లాడుతూ వెంటనే రోడ్డుపై గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టి డాంబర్ పోయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊకంటి సారంగ రెడ్డి, చెన్నూరి అమరేందర్ రెడ్డి, మణికంటి సూర్యనారాయణ రెడ్డి, సొంటి రెడ్డి రంగారెడ్డి, మాలోత్ శ్రీను, పూలమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**మరిపెడ, జనవరి 25 (ప్రజాజ్యోతి)**

మరిపెడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి తన అనుచరులతో కలిసి సుమారు 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామ చంద్ర నాయక్ పార్టీ కండువా కప్పిహార్దికంగాఆహ్వానించారు. ఈ చేరికతో మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగిందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కొత్తపేట సర్పంచ్.

**-భూక్యా ప్రవీణ్ నాయక్.**



**బయ్యారం,,జనవరి 25. ప్రజా జ్యోతి**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ సింగారం-2 ఎస్సీ కాలనీలో ఆదివారం సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ 30 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నూతన రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ భూక్యా ప్రవీణ్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంజూరు చేయించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల 30 లక్షల నిధులతో 5 సిసి రోడ్లు, ఒక కాల్వర్ట్ కు గ్రామ ప్రజలు, పాలకవర్గం సమక్షంలో శంకుస్థాపన చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కనకయ్యకు, ఎంపీ బలరాం నాయక్‌కి సర్పంచ్ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇవే కాకుండా ఎమ్మెల్యే సహకారంతో సింగారం-2 కాలనీకి కమ్యూనిటీ హాల్ ని మంజూరు చేయిస్తానని, గ్రామానికి ఎలాంటి నిధులు వచ్చిన ముందుగా ఎస్సీ కాలనీలకు ప్రాముఖ్యత ఇస్తామని, దశల వారిగా గ్రామంలో ఉన్న ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని, గ్రామ అభివృద్ధికి వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు భూక్యా శ్రీను, బుజ్జి, పుల్లూరి బాలరాజు, మాతంగి ఉపేందర్, ప్రశాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండల వ్యవసాయ కార్యాలయం రైతు వేదికలోకి మార్పు.

**బయ్యారం,,జనవరి 25. ప్రజా జ్యోతి**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న మండల వ్యవసాయ అధికారి కార్యాల యంలో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల ఈ పాత కార్యాలయాన్ని రికార్డులను భద్ర పరచుటకు ఉపయోగించను న్నామని, ప్రస్తుత మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని రైతువేదికలోకి మార్చడం జరిగిందని వ్యవసాయ అధికారి కే. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ప్రాంగణంలో సిబ్బంది, రైతులకు కూర్చునే విధంగా అవసరమైన సౌకర్యాలు అందు బాటులో ఉన్నా యని, ఇక పై వ్యవసాయ శాఖకు సంబంధించిన అన్ని సేవలు రైతువేదిక బయ్యారంలోనే అందించబడతాయని వారు తెలిపారు. రైతులు ఈ మార్పును గమనించి వ్యవసాయ సేవల కోసం రైతు వేదికను సంప్రదించాలన్నారు. ఈ మార్పు జనవరి 26,2026 నుండి అమల్లోకి వస్తుందని తెలిపారు.

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి





**- తొర్రూరు ఆర్డీవో గణేష్**

**-జాతీయ ఓటర్స్ డే సందర్భంగా ముగ్గుల పోటీలు, బహుమతులు**

**మరిపెడ, జనవరి 25 (ప్రజాజ్యోతి)**

జాతీయ 16వ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా తొర్రూరు ఆర్డీవో గణేష్ ఆదివారం మరిపెడ తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి పౌరుడు ఎలాంటి ఒత్తిడి లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకోవాలనిపిలుపునిచ్చారు. ఈ సందర్భం గా మహిళలకు ఓటు హక్కు ప్రాధాన్యతనుతెలియజేసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాల్గొన్న మహిళలు వేసిన ముగ్గుల్లో ప్రాముఖ్యత కలిగిన చిత్రాలను ప్రదర్శించిన వారికి బహుమతులు అందజేశారు. తొర్రూరు ఆర్డీవో గణేష్ మాట్లాడుతూ..మన దేశం ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుతను కాపాడుతుంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించిన గొప్ప దేశంగా మనం ఉన్నాం. ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా, ఒత్తిడి లేకుండా ఓటు వేయాలి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అందరికీ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కొండపల్లి కృష్ణవేణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్. శరత్ చంద్ర, సీనియర్ అసిస్టెంట్ రజిని, కార్యదర్శి సిబ్బంది, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

**స్వాతంత్ర్య సమరయోధురాలు, సీనియర్ ఓటర్లకు ఘన సన్మానం**

గత 60 ఏళ్లుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న స్వాతంత్ర్య సమరయోధురాలు అనంతగిరి వెంకటమ్మ, గుమ్మడి నారాయణలను తొర్రూరు ఆర్డీవో గణేష్, తహసిల్దార్ కృష్ణవేణి ఘనంగా సన్మానించారు. వారికి మెమోరియల్ మరియు బహుమతులు అందజేసి సత్కరించారు.

# ఓటు స్కిట్‌తో మరిపెడ విద్యార్థులు కలెక్టర్ ప్రశంసలు

**మరిపెడ,జనవరి25(ప్రజాజ్యోతి)**



జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25 సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ మోడల్ స్కూల్ మరిపెడలో విద్యార్థులు ప్రదర్శించిన అవగాహన స్కిట్‌ను జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ స్వయంగా తిలకించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ సాధించే విధానాలు, నిజాయితీతో, నిష్పక్షపాతంగా ఓటు వినియోగించుకునే పద్ధతుల గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓరాజేశ్వర్ విద్యార్థుల ప్రదర్శనను అభినందించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులైన పి.ప్రేమ్ చంద్, మైథిలి, దేవి విజ్ఞత, రీటారాణి లను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. పాఠశాల గౌరవ ప్రిన్సిపల్ మహమ్మద్ అఖ్తర్ గైడ్ టీచర్ నాగేశ్వరరావు కూడా విద్యార్థుల ఉత్సాహాన్ని, అవగాహన కార్యక్రమంలో చూపిన నైపుణ్యాన్ని మెచ్చు కున్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ఓటరు అవగాహన పెంచడంతోపాటు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, బాధ్య తాయుత పాల్గొనడం పట్ల ఆసక్తి కలిగించేలా చేసింది. జిల్లా పరిపాలన ఇలాంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్ ఓటర్లను సిద్ధం చేస్తోందని అధికారులు తెలిపారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థి ఉపన్యాస పోటీలో అదుర్స్..

**- కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా స్థాయి లో బహుమతి అందుకున్న దీక్షిత్.**

**నెల్లికుదురు జనవరి 25, (ప్రజా జ్యోతి)**




నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన ఆదర్శ పాఠశాల విద్యార్థి "దీక్షిత్"జిల్లా స్థాయిలో ఉపన్యాసం పోటీలో పాల్గొ ని ప్రథమ బహుమతి పొంది పలువురు చేత ఔరా అనిపించి ప్రశంసలు అందుకున్నాడు. జాతీయ ఓటర్ల దినోత్సవం సంద ర్భంగా మండలంలో నిర్వహించిన మండల స్థాయి జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆదివారం మహబూబాబాద్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతిలో మీదుగా "మై ఇండియా మై ఓట్" అనే అంశంపై ఉపన్యాస పోటీలు డ్రాయింగ్ పాటల పోటీలు నిర్వహించగా, గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం కలెక్టరేట్లో కలెక్టర్ చేతుల మీదుగా బహుమ తులు అందుకొన్నారు. నెల్లికుదురు ఆదర్శ పాఠశాల 9వ తరగతి విద్యానభ్యసిస్తున్న విద్యార్థి సింగం దీక్షిత్ ఉపన్యాస పోటీలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొన్నాడు. దీక్షిత్‌కు గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు నవీన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతులమీ దుగా బహు మతిని అందు కున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, అనిల్ కుమార్, డీఈవో రాజేశ్వర్, పాల్గొనగా విద్యార్థి దీక్షిత్ ను పలువురు అధికారులు అభినంధించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షిం చారు. విద్యార్థుల తల్లిదండ్రులు సింగరం నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.